





# కరపత్రం

SINCE 2014

సోమవారం జూన్ 2, 2025 | సంపుటి :0 | సంచిక :228 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


# పోలీసు సేవా పతకాలు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం..

## 11 మందికి శౌర్య పతకం






హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం పోలీసు సేవా పతకాలను ప్రకటించింది. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీసు సేవా పతకాలను ప్రకటిస్తూ హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు.

పోలీసుశాఖలో పనిచేసే గ్రేహౌండ్స్‌కు చెందిన 9 మందికి శౌర్య పతకం దక్కింది. 16 మంది మహోన్నత సేవా పతకం, 92 మంది ఉత్తమ సేవా పతకం, 47 మంది కఠిన సేవా పతకం, 461 మంది సేవా పతకం అందుకోనున్నారు. ఇక అవినీతి నిరోధక శాఖలో ఒకరికి మహోన్నత సేవా, నలుగురికి ఉన్నత సేవా, 17 మందికి సేవా పతకాలు దక్కాయి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలో ఒకరికి ఉత్తమ సేవా, ఐదుగురికి సేవా పతకాలు వచ్చాయి. డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీస్ శాఖలో ఇద్దరికి శౌర్య పతకం, ఒకరికి మహోన్నత పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా, 14 మందికి సేవా పతకాలు దక్కాయి. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌లో ఒకరికి మహోన్నత సేవా, ముగ్గురికి ఉత్తమ సేవా, 15 మందికి సేవా పతకాలను ప్రభుత్వం ప్రకటించింది.

## మావోయిస్టుల పేరుతో సాధారణ ప్రజలను కాల్చి చంపుతున్నరు:



2లో..

## దేశవ్యాప్తంగా ఎన్ఐఏ తనిఖీలు..

### పాక్ గూఢచర్యంపై దర్యాప్తు వేగవంతం..!




2లో..

## సనాతన ధర్మాన్ని అపహాస్యం చేసే టీఎంసీ నేతలపై చర్యలేవీ..?: పవన్ కల్యాణ్



2లో..

## CMరేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ కవిత లేఖ

### హైదరాబాద్‌లో ఇద్దరే ఉన్నరు..

హైదరాబాద్: జీహెచ్ఎంసీ మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ వెహికల్స్ టెండర్స్ వివాదంపై సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. జీహెచ్ఎంసీలోని 150 డివిజిన్లలో మాన్ సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్ స్టంట్ రిపేర్ టీమ్స్‌కు సంబంధించిన పనులు చేపట్టేందుకు పిలిచిన టెండర్లలో స్థానిక కాంట్రాక్టర్లకు నష్టం వాటిల్లుతోందని ఆమె లేఖ ద్వారా సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

2లో..




## కాంగ్రెస్ ప్రభుత్వంలో


### అవినీతి వికేంద్రీకరణ: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

దేశ అభివృద్ధిపై చర్చకు సిద్ధమని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి.. కాంగ్రెస్ పార్టీకి సవాల్ చేశారు.



2లో..

## విందులు, వినోదాల కోసమే అందాల పోటీలు పెట్టారు



2లో..

## బాలికపై సామూహిక అత్యాచారం..

### వీడియోతో బ్లాక్‌మెయిల్ చేసి మళ్లీ ఘోరం!



2లో..

కరపత్రం
తెలుగు దిన పత్రిక
సోమవారం జూన్ 2 2025

## మృతిడి కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్..



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూన్ 1**



జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వర్తిస్తూ,గుండెపోటుతో మృతి చెందిన పూలాల కుమార్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ధైర్యంగా ఉండాలని,అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రైవేటు హాస్పిటల్ లో ఉన్న ఇన్ పేషెంట్లకు బ్రెడ్డు పండ్ల పంపిణీ

**కరపత్రం ప్రతినిధి వేములవాడ జూన్ 1**





మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ద్వారా దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నదాన, సేవాకార్యక్రమాలు నేటికి 1500 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా వేములవాడ పట్టణంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు హాస్పిటల్ లో ఉన్న ఇన్ పేషెంట్లకు డాక్టర్లు, ట్రస్టు సభ్యులు బ్రెడ్డు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ట్రస్టు సభ్యులు రిటైర్డ్ వేములవాడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ ముల్కనూరి మారుతి మాట్లాడుతూ మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు అనేది మొదటగా మై వేములవాడ వాట్సాప్ గ్రూపుగా ఉండి కరోనా కష్టకాలం నుండి క్రమం తప్పకుండా అన్నదాన, సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాలకు సహకారం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ట్రస్టు ద్వారా చేసే కార్యాక్రమాలకు నా వంతు సహకారం ఎల్లవేళలా వుంటాయని, 1500 రోజులుగా సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్న సభ్యుల సేవలు అభినందనీయ మని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, ముల్కనూరి మారుతి డాక్టర్ బెజ్జంకి రవీందర్, పాత సంతోష్, గొండ ప్రసాద్, పసుల శ్రీనివాస్ మరియు కోటగిరి రాజశేఖర్ పాల్గొన్నారు.

## రాజన్న ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం మరియూ స్వీట్ల పంపిణీ



### - 1500 రోజులకు చేరుకున్న అన్నదాన సేవా కార్యక్రమాలు

**కరపత్రం ప్రతినిధి వేములవాడ జూన్ 1**

దాతల సహకారంతోనే ఇన్ని రోజులుగా అన్నదాన, సేవా కార్యక్రమాలను చేయగలుగుతున్నామని, దాతలకు కృతజ్ఞతలు తెలిపిన ట్రస్టు సభ్యులు

**మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1500 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో ఆదివారం రోజున రాజన్న ఆలయం వద్ద 200మంది పేదలకు, అన్నార్తులకు భక్తులకు అన్నదాన స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప సంపత్ స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, పాత సంతోష్, నక్క వేణు, గొండ ప్రసాద్, పసుల శ్రీనివాస్, మధు రఘునందన్ వాణి దంపతులు, మిల్కూరి సంతోష్ కుమార్ మనవడు మనవరాలు మిల్కూరి కృషి పటేల్ కృతిక పటేల్ మనోజ్ రమేష్ వంశీ వేణు శ్రీధర్పాల్గొన్నారు.

## బాలికపై సామూహిక అత్యాచారం.. వీడియోతో బ్లాక్‌మెయిల్ చేసి మళ్లీ ఘోరం!

మొదటి పేజీ తరువాయి

బాలికను బ్లాక్‌మెయిల్ చేసి ఆరుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి ఒడిగట్టిన దారుణ ఘటన బెళగావిలో చోటుచేసుకుంది.బెళగావి: కర్ణాటకలోని బెళగావిలో 15 ఏళ్ల బాలికపై దారుణం చోటుచేసుకుంది. బాలికను బ్లాక్‌మెయిల్ చేసి ఆరుగురు వ్యక్తులు ఆమెపై సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. ఈ కేసులో ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు.. మిగతా నలుగురు పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆరు నెలల క్రితం ఈ బాలిక స్నేహితుడు (నిందితుల్లో ఒకడు) బెళగావిలోని కొండ ప్రాంతానికి ఆమె తీసుకెళ్లాడు. అక్కడ సామూహిక అత్యాచారానికి ఒడిగట్టి.. ఈ దుశ్చర్యను ఫోన్‌లలో రికార్డు చేశారు. తమ మాట వినకపోతే ఆ వీడియోను ఆన్‌లైన్‌లో పెడతామంటూ బెదిరించి తాజాగా మరోసారి బాలికపై అఘాయిత్యానికి ఒడిగట్టారు. ఈసారి కూడా ఈ కిరాతక చర్యను రికార్డు చేసి బెదిరింపులు కొనసాగించారు. దీంతో బాలిక శనివారం పోలీసులను ఆశ్రయించడంతో ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశామని.. మిగతా నిందితుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మావోయిస్టుల పేరుతో సాధారణ ప్రజలను కాల్చి చంపుతున్నరు:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: మావోయిస్టుల పేరుతో సాధారణ ప్రజలను కాల్చి చంపుతున్నారని టీజేఎస్ పార్టీ చీఫ్, ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ తక్షణమే నిలిపివేసి కాల్పుల విరమణ ప్రకటించి సీపీఐ(మావోయిస్టు) పార్టీతో శాంతి చర్చలకు పూనుకోవాలని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం (జూన్ 1) శాంతి చర్చల(పీస్ డైలాగ్) కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పలు రాజకీయ పార్టీలు, వామపక్ష, విప్లవ పార్టీలు, పౌర, మానవ హక్కుల, ప్రజా సంఘాలు పాల్గొన్నాయి. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. మావోయిస్టులపై జరుగుతున్న దాడులు నిలిపివేసేందుకు చర్చలు జరగాలన్నారు. సామాజిక, ఆర్థిక అవసరాల నేపథ్యంలో జరుగుతున్న పోరాటాలను శాంతి చర్చలతో పరిష్కరించుకోవాలని సూచించారు.సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు చర్చలు జరపాలని అన్నారు. కేంద్రం, మావోయిస్టులు శాంతియుతంగా సమస్యలు పరిష్కరించాలని కోరారు. మావోయిస్టులతో శాంతి చర్చల కోసం పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్లి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతం దండకారణ్యంలో జరుగుతున్న ఆపరేషన్ కగార్ ఆపి కాల్పుల విరమణ ప్రకటించి.. కేంద్రం, మావోయిస్టులు శాంతి చర్చలు జరపడానికి మద్దతిస్తున్నామన్నారు.

## దేశవ్యాప్తంగా ఎన్ఐఏ తనిఖీలు.. పాక్ గూఢచర్యంపై దర్యాప్తు వేగవంతం..!

మొదటి పేజీ తరువాయి

జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) దేశవ్యాప్తంగా 15 చోట్ల ఏకకాలంలో తనిఖీలు చేపట్టింది. వీటిల్లో ఢిల్లీ, ముంబయి, హరియాణా, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, అస్సాం, పశ్చిమ బెంగాల్ ఉన్నాయి. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐతో సంబంధాలున్నట్లు అనుమానిస్తున్న వ్యక్తులకు చెందిన నివాస గృహాలు, ఆఫీస్‌లు వీటిల్లో ఉన్నాయి.ఈ దాడుల సందర్భంగా పలు ఎలక్ట్రానిక్ పరికరాలను కూడా సీజ్ చేశారు. కొన్ని సున్నితమైన ఆర్థిక పత్రాలు కూడా జాతీయ దర్యాప్తు సంస్థకు దొరికాయి. పాకిస్థాన్ నుంచి గూఢచర్యం రాకెట్‌ను నడిపిస్తున్న ఆపరేటివ్‌ల సమాచారాన్ని తెలుసుకోవడానికి వీటిని విశ్లేషిస్తామని అధికారులు వెల్లడించారు. గూఢచర్యానికి అవసరమైన ఆర్థిక సహకారాలు వీరి నుంచి అందినట్లు తాము అనుమానిస్తున్నామన్నారు.మే 20 తేదీన జాతీయ దర్యాప్తు సంస్థ ఓ వ్యక్తిని అరెస్టు చేసింది. అతడు 2023 నుంచి పాక్‌కు సున్నితమైన సమాచారాన్ని సేకరించి పంపిస్తున్నట్లు గుర్తించారు. వీటిల్లో జాతీయ భద్రతకు ముప్పుగా మారే అంశాలు కూడా ఉన్నాయి. అతడికి భారత్‌లోని పలువురు వ్యక్తుల నుంచి నిధులు అందేవి. ఇప్పటికే ప్రముఖ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా సహా పలువురిని గూఢచర్యం కేసులో దర్యాప్తు బృందాలు అదుపులోకి తీసుకొన్నాయి. ఈ క్రమంలో కాసిం అనే వ్యక్తిని అరెస్టు చేశారు. సున్నితమైన సమాచారాన్ని అతడు పాకిస్థాన్‌కు చేరవేసినట్లు తెలుస్తోంది.

## సనాతన ధర్మాన్ని అపహాస్యం చేసే టీఎంసీ నేతలపై చర్యలేవీ..?: పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి

ఆపరేషన్ సిందూర్ సమయంలో అభ్యంతరకర పోస్టు పెట్టిన ఇన్‌ఫ్లూయెన్సర్, న్యాయ విద్యార్థిని శర్మిష్ఠ పనోలీని కోల్‌కతా పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ప్రస్తుతం ఇది రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. దీనిపై తాజాగా ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పందించారు. ఈ సందర్భంగా సనాతన ధర్మాన్ని అపహాస్యం చేస్తూ మాట్లాడే టీఎంసీ ఎంపీలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సనాతన ధర్మంపై మాట్లాడిన వీడియోను పవన్ ఎక్స్‌లో పోస్టు చేశారు. “ఆపరేషన్ సిందూర్ సమయంలో న్యాయ విద్యార్థిని శర్మిష్ఠ ఒక వీడియో పోస్టు చేసింది. తన మాటలు కొంత మందికి బాధ కలిగించేవిగా ఉన్నాయని గ్రహించిన ఆమె.. దాన్ని తొలగించి, క్షమాపణలు కూడా చెప్పింది. పశ్చిమ బెంగాల్ పోలీసులు అత్యంత వేగంగా స్పందించి ఆమెపై చర్యలు తీసుకున్నారు. కానీ, సనాతన ధర్మాన్ని అపహాస్యం చేస్తూ కోట్లాది మంది బాధకు కారణమైన అక్కడి నాయకులు, టీఎంసీ ఎంపీల సంగతి ఏంటి? వారి వ్యాఖ్యలకు క్షమాపణలు ఎక్కడ?వారిని ఎందుకు అరెస్టు చేయలేదు? దైవదూషణను ఎప్పుడూ ఖండించాలి. లౌకికవాదం రెండు వైపులా ఉండాలి. ఇది కొందరికి కవచం.. మరికొందరికి ఖడ్గం కాకూడదు. పశ్చిమ బెంగాల్ పోలీసులు అందరిపట్ల ఒకేలా వ్యవహరించాలి” అని పవన్ రాసుకొచ్చారు.పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్‌పై స్పందించని బాలీవుడ్ నటులను ఉద్దేశిస్తూ శర్మిష్ఠ సామాజిక మాధ్యమాల్లో ఒక వీడియో పోస్టు చేసింది. దీనిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో వెంటనే తొలగించి క్షమాపణలు కోరింది. ఈక్రమంలోనే ఆమెపై పలు ఫిర్యాదులు నమోదు కావడంతో పోలీసులు అరెస్టు చేశారు. ఆమెను కోర్టులో హాజరుపరచగా.. న్యాయస్థానం 14 రోజుల పాటు జ్యుడిషియల్ కస్టడీ విధించింది.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో

### అవినీతి వికేంద్రీకరణ: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: దేశ అభివృద్ధిపై చర్చకు సిద్ధమని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి.. కాంగ్రెస్ పార్టీకి సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, భాజపా ప్రభుత్వానికి నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర పదాధికారులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులకు వర్క్‌షాప్ నిర్వహించారు. నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలన, అంతర్జాతీయ యోగాదినోత్సవం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహణ, వ్యవసాయానికి కేంద్రం అందిస్తున్న సహాయ సహకారాలు, రాష్ట్రంలో అకాలవర్షాల వల్ల జరిగిన నష్టం, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, తాజా రాజకీయ పరిణామాలపై ప్రధానంగా చర్చ జరిగింది.

కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల వద్దకు వెళ్లి 11 ఏళ్ల మోదీ పాలనను వివరించాలని పదాధికారులకు దిశానిర్దేశం చేశారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలపాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని తెలిపారు. భారాస, కాంగ్రెస్ రెండూ కలిసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయని, తెలంగాణను రక్షించుకోవాల్సిన అవసరముందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి వికేంద్రీకరణ జరిగిందని, భారాస ప్రభుత్వంలో అవినీతి కేంద్రీకృతం అయిందని ఆరోపించారు. కాంగ్రెస్ అధిష్ఠానానికి డబ్బులు తెలంగాణ రాష్ట్రం నుంచే వెళుతున్నాయని తీవ్ర ఆరోపణలు చేశారు. భాజపా తప్ప తెలంగాణ రాష్ట్రాన్ని ఏ పార్టీ కాపాడలేదని, అందుకే ప్రజలు భాజపా వైపు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలు, భారాస అవినీతిని ప్రజల ముందుకు తీసుకెళ్లాలని పార్టీ నేతలకు సూచించారు.

## CMరేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ కవిత లేఖ

మొదటి పేజీ తరువాయి

ఈ పనులు చేపట్టేందుకు గతంలో కేవలం ఐదు నెలల కోసం టెండర్లు పిలువగా, ఈసారి మూడేళ్ల కాలపరిమితికి టెండర్లు పిలిచారని పేర్కొన్నారు. ఈ పనులు చేపట్టేందుకు వినియోగించే వాహనాల్లో కొన్ని స్పెసిఫికేషన్స్ ఉండాలనే నిబంధనలు పెట్టారు. కానీ ఆ స్పెసిఫికేషన్స్ ఉన్న వాహనాలను విక్రయించే డీలర్లు హైదరాబాద్‌లో కేవలం ఇద్దరే ఉన్నారని అన్నారు.

టెండర్లలో పాల్గొన్న స్థానిక కాంట్రాక్టర్లకు ఆయా డీలర్లు వాహనాలు సరఫరా చేసేందుకు సమ్మతి ఇవ్వకపోవడంతో వారు కర్నాటక డీలర్ల నుంచి ఎన్‌వోసీ తీసుకొని టెండర్లలో పాల్గొన్నారు. ఆ కాంట్రాక్టర్లకు ఎంవోయూకు సంబంధించిన ఫిజికల్ కాపీలు సమర్పించడానికి జీహెచ్ఎంసీలోని కొందరు అధికారులు తగినంత సమయం ఇవ్వడం లేదని.. తద్వారా వారిని టెండర్లలో డిస్ క్వాలిఫై చేసి తాము ముందే ఒప్పందం కుదుర్చుకున్న రెండు సంస్థలకు లబ్ధి చేకూర్చే ప్రయత్నం జరుగుతున్నదని ఆరోపించారు.

ఈ పనుల కోసం గతంలో వినియోగించిన వాహనాల ద్వారా రెండు, మూడు క్యూబిక్ మీటర్ల మెటీరియల్ తరలించే అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు జీహెచ్ఎంసీ జారీ చేసిన టెండర్ నోటిఫికేషన్‌లో పేర్కొన్న స్పెసిఫికేషన్స్ ఒక విదేశీ కంపెనీకి చెందిన వాహనాలకు మాత్రమే ఉన్నది. ఆ వాహనాల్లో ఒక క్యూబిక్ మీటర్ మెటీరియల్ కూడా తరలించడం సాధ్యం కాదని మీడియాలో కథనాలు వచ్చాయని తెలిపారు.

కేవలం ఆ కారణంతోనే ఒక ఏడాదికి గతంలో రూ.5.40 కోట్లు అయ్యే వ్యయం రెట్టింపు కన్నా ఎక్కువగా పెరిగి రూ.11.25 కోట్లకు చేరింది. అంటే ఏటా రూ.5.85 కోట్ల ప్రజాధనం అధనంగా ఖర్చు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.మున్సిపల్ శాఖను కూడా మీరే చూస్తున్నందున మీ శాఖ పరిధిలోని జీహెచ్ఎంసీ టెండర్లలో తెలంగాణ బీసీ కాంట్రాక్టర్లకు అన్యాయం జరుగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. వెంటనే మాన్ సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్ స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

గతంలో మాదిరిగా వార్డుల వారీగా మళ్లీ టెండర్లు పిలిస్తే 150 మంది కాంట్రాక్టర్లకు ఉపాధి కలుగుతుందన్నారు.

దీనికి విరుద్ధంగా జీహెచ్ఎంసీ జోన్‌ల వారీగా టెండర్లు పిలవడంతో తొమ్మిది టెండర్లు మాత్రమే దాఖలు చేసే అవకాశం లభించింది. ఈ తొమ్మిది టెండర్లను కేవలం రెండు సంస్థలకే కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఈ టెండర్ల పేరుతో ప్రజాధనం దుర్వినియోగానికి ప్రయత్నిస్తోన్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## విందులు, వినోదాల కోసమే అందాల పోటీలు పెట్టారు

మొదటి పేజీ తరువాయి

సిద్దిపేట: జగదేవ్‌పూర్ మండలం తీగుల్‌లో ఏర్పాటు చేసిన భారాస కార్యాలయాన్ని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రారంభించారు. కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలుగుతల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.“అందాల పోటీలకు రూ.200కోట్లు ఖర్చు పెట్టారు. అనుచితంగా ప్రవర్తించినట్టు మిస్ ఇంగ్లాండ్ ఆరోపించారు. విందులు, వినోదాల కోసమే అందాల పోటీలు పెట్టారు. ఆ పోటీల వల్ల రాష్ట్రానికి చెడ్డ పేరు మాత్రమే. మూసీ పునరుద్ధరణ, హైడ్రా అని అన్నీ వదిలేశారు. రాజీవ్ యువశక్తి పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలకే లబ్ధి చేకూరుతుంది. ఉద్యమ సమయంలో ఎంతో స్ఫూర్తినిచ్చిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చారు. ఇదేనా రేవంత్‌రెడ్డి తెచ్చిన మార్పు? కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామంటున్నారు. రైతు బంధు, కల్యాణ లక్ష్మి, జిల్లాకో మెడికల్ కాలేజీ ఇచ్చారు.. రద్దు చేస్తారా? అద్భుతమైన సచివాలయం కట్టారు అది తీసేస్తారా? 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు. అది తొలగిస్తారా? దేవుడి మీద ఒట్టు పెట్టి మాట తప్పిన వ్యక్తి సీఎం రేవంత్‌రెడ్డి” అని హరీశ్‌రావు విమర్శించారు.

# స్థానిక సమరం .. యుద్ధానికి సిద్ధమవుతున్న యోధులు

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభించబోతున్నదన్న ఊహాగానాలు పల్లకీలో సవారీ చేస్తున్నాయి.ముందుగా ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించబడుతుందని అనుకుంటున్నారు.ఈ ఎన్నికల్లో పార్టీ సింబల్ ఉంటుంది కాబట్టి మండల స్థాయిలో ప్రజా వ్యతిరేకతను తట్టుకోవచ్చని పాలక పార్టీ భావిస్తున్నట్టు సమాచారం.ఈ ఎన్నికల తర్వాత 10,15 రోజుల తర్వాత పార్టీ సింబల్ లేకుండా గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని రాజకీయ వర్గాల నుండి వినిపిస్తున్న సమాచారం.గ్రామ స్థాయిలో ప్రజల అసంతృప్తి నేరుగా పోటీ చేసే అభ్యర్థులపై పడుతుంది కాబట్టి గ్రామ పంచాయతీ ఎన్నికలు కొద్దిగా ఆలస్యంగా చేపట్టాలని పాలక ప్రభుత్వ వ్యూహం గా తోస్తున్నది చర్చలు నడుస్తున్నాయి.

**– రిజర్వేషన్ల టెన్షన్**

ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు గ్రామాల్లో ఉన్న సామాజిక వర్గాలను బట్టి రిజర్వేషన్లపై అంచనా వేసుకుంటున్నారు. అన్నీ కలిసొస్తే త్వరలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని నేతలు భావిస్తున్నారు.ఇప్పటికే గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం కాగా రిజర్వేషన్లు ఖరారు కావాల్సి ఉ:ది. ఆ ప్రక్రియ కూడా వేగంగా జరుగుతున్న క్రమంలో




ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల తర్వాత గ్రామ పంచాయతీల ఎన్నికలు ఉండొచ్చొన్న ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్లు కలిసొస్తే పోటీ చేయాలన్న సంకల్పంతో ఉన్న ఆశావహులు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

**– జంప్ జిలానీలు రెడీ**

స్థానిక సంస్థల సమరం సమీపిస్తుండడంతో నాయకులు మల్లగుల్లాలు పడుతున్నారు.

**–ఉన్న పార్టీలోనే కొనసాగాలా..? పక్క పార్టీలోకి జంప్ చేయాలా..?అనే సందిగ్ధంలో ఉన్నారు.**

కొందరు పార్టీతో పనిలేకుండా ఓటర్లను పలకరిస్తూ తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటిస్తున్నారు.ఇకపోతే పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంలో ఆ పార్టీలోని నాయకుల్లో




స్థానిక సంస్థల ఎన్నికలపై జోష్ పెరిగింది.జిల్లాలో గత పాలక వర్గాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు అత్యధిక సంఖ్యలో గులాబీ పార్టీకి చెందిన వారే గెలుపొందారు.కొన్ని చోట్ల కాంగ్రెస్ నుంచి గెలుపొందిన తర్వాత గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రస్తుతం రాజకీయ పరిణామాలు మారాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. దీంతో గతంలో బీఆర్ఎస్ కు వెళ్లిన వారు సొంత గూడు కాంగ్రెస్ కు తిరిగొచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల అసంతృప్తిని కొందరు ఊగిసలాటలో సతమతమవుతున్నారు.మూడో ప్రత్యామ్నాయంగా బిజెపి ఎదిగిన స్థితిని గమనిస్తున్న నేతలు అటు బిజెపి కి వెళ్లాలా? లేక మళ్ళీ బిఆర్ఎస్ కు తిరిగి వెళ్ళాలా? అని అనుచరులతో సమాలోచనలు సాగిస్తున్నారు.సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ స్థానాలపై ఆశలు పెంచుకొని పార్టీ పెద్దల మద్దతు కూడ గట్టుకునే ప్రయత్నం మొదలు పెట్టారు.

**– ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకున్న వారు ఈసారి తమకు పదవీ యోగం ఉంటుందనే ఆశతో ఉన్నారు**

## కోరుట్ల ఏఎస్ఐ కి తెలంగాణ పోలీసు సేవా పతకం

**కరపత్రం కోరుట్ల టౌన్**



కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న ఎం. సత్తయ్య కు హోం మంత్రిత్వ శాఖ అందజేసే తెలంగాణ పోలీస్ సేవా పథకం కు ఎంపికయ్యారు.పోలీసు విధుల నిర్వహణలో చక్కని ప్రతిభ చూపి విశిష్ట సేవలు అందించిన వారికి పోలీస్ సేవా పతకం అందిస్తున్నారు.ఈ క్రమంలో కోరుట్ల ఏఎస్ఐ సత్తయ్య కు పోలీసు సేవ పతకం రావడంతో మెట్పల్లి డీఎస్పీ అడ్డూరి రాములు, కోరుట్ల సీఐ సురేష్ బాబు. ఎస్సై శ్రీకాంత్ లు తోటి సిబ్బంది ఆయనను అభినందించారు.

## ఉచిత పిల్లల వైద్య శిబిరానికి విశేష స్పందన



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో మెట్‌పల్లికి చెందిన సిరి పిల్లల హాస్పిటల్ అధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత పిల్లల వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరం ద్వారా ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చిలుక చైతన్య సుమారు 110 మందికి పైగా పిల్లలకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు.

## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై నివాసితుల ఆవేదన



**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ విష్ణుపురి కాలనీ వర్షాకాలం దరిచేరగానే వరద ముంపుకు గురవుతూ, కాలనీ ప్రజలను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టి వేస్తోంది. వరద నీరు ఇళ్లలోకి ప్రవేశించి ప్రజల జీవన విధానాన్ని ఇబ్బందులకు గురిచేస్తోంది. కాలనీ నివాసితులు ఇప్పటికే పలు మార్లు మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి ప్రత్యక్ష చర్యలు చేపట్టకపోవడంతో వారు అసంతృప్తిగా ఉన్నారు.

## ఆరపేట కాలనీలో ఆటగాళ్ల అరెస్ట్



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
మెట్ పల్లి పట్టణంలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్ట్ చేసినట్టు మెట్ పల్లి ఎస్సై పి కిరణ్ కుమార్ తెలిపారు.ఆదివారం విశ్వాసనీయ సమాచారం మేరకు మెట్ పల్లి పట్టణంలోని ఆరపేట కాలనీలో ఆదివారం సాయంత్రం పేకాట కార్డ్స్ ఆడుతున్న ఆరుగురిని పట్టుకుని కేసు నమోదు చేశామని చెప్పారు.వారి వద్ద రూపాయలు 13750 సీజ్ చేసినట్టు మెట్ పల్లి ఎస్సై పి కిరణ్ కుమార్ చెప్పారు.

## పెద్దమ్మ తల్లికి బోనాలు



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తిలో మిది వాడకట్టులో ముదిరాజ్ సంఘం నుతనంగా నిర్మాణం చేసిన పెద్దమ్మ ఆలయ పండుగ అదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కుల పెద్ద మనుషులు అమ్మవారికి పసుపు కుంకుమ , చిరా, సార తదితర పూజ సామాగ్రిలతో పాటు మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారికి బోనాలతో, పోతరాజుల విన్యాసాలను మధ్య ప్రదాన విదులగుండా దప్పు చప్పులతో ఎదుర్కొంటూ తీసుకొని వెళ్లి అలయం లో అమ్మవారికి మెక్కులు చెల్లించుకున్నారు.

## ఒకే దేశం..ఒకే ఎన్నిక దేశాభివృద్ధికి మార్గదర్శకం

**– ఓబీసీ జాతీయ కమిషన్‌కు చట్టబద్ధ హోదా ఇచ్చిన ప్రభుత్వం బీజేపీదే...**
**– రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్...**

**కరపత్రం నిజామాబాద్ స్పోర్ట్స్,జూన్ 01 :**
బీజేపీ జిల్లా కార్యలయంలో బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అనివార్యమైనవని,ప్రతి ఏడాది ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే పాలనా వ్యవస్థ దెబ్బతింటుంది.అందుకే 'ఒకే దేశం..ఒకే ఎన్నిక' అనే ఆలోచన భారతదేశం కోసం అవసరం,ఇది దేశవ్యాప్తంగా ఒక సమైక్యతను,సమర్థతను తీసుకురావడమే కాకుండా ప్రజాధనాన్ని కూడా ఆదా చేస్తుందని వివరించారు.మోదీ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అంకితభావంతో పని చేస్తోందని పేర్కొంటూ,ముందుకు వెళుతుందని




అన్నారు."ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా కోట్లాది మంది పేదలకు రూ. 5 లక్షల వరకూ ఆరోగ్య బీమా అందుతోంది.ఉజ్వల యోజన ద్వారా మహిళలకు ఉచితంగా వంటగ్యాస్ కనెక్షన్లు లభించాయి.పీఎం కిసాన్ ద్వారా రైతులకు సంవత్సరానికి రూ. 6,000 నేరుగా ఖాతాలో జమ అవుతోంది.12 కోట్లకు పైగా టాయిలెట్ల నిర్మాణం ద్వారా స్వచ్ఛ భారత్ గమ్యం చేరుకుంటోంది.జనధన్ ఖాతాల ద్వారా బ్యాంకింగ్ సదుపాయం తుది పల్లె వరకు చేరిందని గణాంకాలతో వివరించారు.ఓబీసీలకు రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఖరి కపటమైనదని పేర్కొన్నారు.బీజేపీ మాత్రం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఓబీసీ జాతీయ కమిషన్‌కు చట్టబద్ధ హోదా ఇచ్చిన ప్రభుత్వం బీజేపీదే.మోదీ ఓబీసీలకు గౌరవం కలిగించేలా విధానాలు రూపొందిస్తున్నారనీ తెలిపారు.ఇటీవల బీఆర్ఎస్ నేత కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు.ఆమెకు జవాబు తండ్రి కెసిఆర్ మాత్రమే చెప్పాలని బీజేపీకి అటువంటి ఆలోచన గాని చర్చలు గాని జరగలేదని అన్నారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటెల్ కులాచారి,జాతీయ పసుపు బోర్డు చేర్మెన్ పల్లె గంగరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకర్ లక్ష్మి నారాయణ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి,రూరల్ కన్వీనర్ పద్మ రెడ్డి,కార్పొరేటర్ మాస్టర్ శంకర్,సాయి వర్ధన్,వెల్డింగ్ నారాయణ,మండల అధ్యక్షులు తారక్ వేణుగోపాల్,బాలాపురం ఆనంద్ రావు, కోడూరు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా విగ్రహ పున: ప్రతిష్టాపన వేడుకలు

**కరపత్రం కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని శ్రీ వాసవి మాత దేవాలయంలో విగ్రహ పున: ప్రతిష్ట వేడుకలు ఆదివారం వైభవమూగ ప్రారంభమయ్యాయి. హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతి స్వామి నేతృత్వంలో కోరుట్ల పట్టణ పురోహితులు పాలెపు రాము శర్మ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా మొదటి రోజున ముత్తయిదువల తో సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.

## ధ్యానంతోనే ప్రతి ఒక్కరి జీవితం ఆనందమయం



**– ప్రజ్ఞానంద సరస్వతి...**

**కరపత్రం డొంకేశ్వర్,జూన్ 01 :**
ధ్యానం ప్రతి ఒక్కరి జీవన విధానంలో భాగమైనట్లయితే వారి జీవితం ఆనందమయంగా ఉంటుందని కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ మంగి రాములు మారాజ్ అన్నారు.ఆదివారం డొంకేశ్వర్ మండలంలోని అన్నారం గ్రామంలో ప్రధాన వీధుల గుండా శాఖాహార ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా సింధు సత్సంగ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు స్థిత ప్రజ్ఞనంద సరస్వతి హాజరై మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ భగవద్గీతను చదివి ఆచరించాలని,చిన్నారులకు చిన్ననాటి నుండి భగవద్గీత పట్ల ఆసక్తి కనబరిచేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.సనాతన ధర్మాన్ని పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి,దయానంద్,గంగాధర్, శ్రీనివాస్,సాయికుమార్,సత్యనారాయణ రాజు,సంతోష్ కుమార్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అనంతపద్మనాభ స్వామి వారి కల్యాణ మహోగత్సవం

**కరపత్రం కోరుట్ల టౌన్**



కోరుట్ల మండలం అయిలాపూర్ లో శ్రీ అనంతపద్మనాభ స్వామివారి 22వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు మునేంధర్, గిరి, ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవం గా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
సోమవారం జూన్ 2 2025

# ఒకే దేశం..ఒకే ఎన్నిక దేశాభివృద్ధికి మార్గదర్శకం

- ఓబీసీ జాతీయ కమిషన్‌కు చట్టబద్ధ హోదా ఇచ్చిన ప్రభుత్వం బీజేపీదే...
- రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్...

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

బీజేపీ జిల్లా కార్యలయంలో బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అనివార్యమైనవని,ప్రతి ఏడాది ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే పాలనా వ్యవస్థ దెబ్బతింటుంది.అందుకే 'ఒకే దేశం..ఒకే ఎన్నిక' అనే ఆలోచన భారతదేశం కోసం అవసరం,ఇది దేశవ్యాప్తంగా ఒక సమైక్యతను,సమర్థతను తీసుకురావడమే కాకుండా ప్రజాధనాన్ని కూడా ఆదా చేస్తుందని వివరించారు.మోదీ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అంకితభావంతో పని చేస్తోందని పేర్కొంటూ,ముందుకు వెళుతుందని




అన్నారు."ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా కోట్లాది మంది పేదలకు రూ. 5 లక్షల వరకూ ఆరోగ్య బీమా అందుతోంది.ఉజ్వల యోజన ద్వారా మహిళలకు ఉచితంగా వంటగ్యాస్ కనెక్షన్లు లభించాయి.పీఎం కిసాన్ ద్వారా రైతులకు సంవత్సరానికి రూ. 6,000 నేరుగా ఖాతాలో జమ అవుతోంది.12 కోట్లకు పైగా టాయిలెట్ల నిర్మాణం ద్వారా స్వచ్ఛ భారత్ గమ్యం చేరుకుంటోంది.జనధన్ ఖాతాల ద్వారా బ్యాంకింగ్ సదుపాయం తుది పల్లె వరకు చేరిందని గణాంకాలతో వివరించారు.ఓబీసీలకు రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఖరి కపటమైనదని పేర్కొన్నారు.బీజేపీ మాత్రం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఓబీసీ జాతీయ కమిషన్‌కు చట్టబద్ధ హోదా ఇచ్చిన ప్రభుత్వం బీజేపీదే.మోదీ ఓబీసీలకు గౌరవం కలిగించేలా విధానాలు రూపొందిస్తున్నారనీ తెలిపారు.ఇటీవల బీఆర్ఎస్ నేత కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు.ఆమెకు జవాబు తండ్రి కెసిఆర్ మాత్రమే చెప్పాలని బీజేపీకి అటువంటి ఆలోచన గాని చర్చలు గాని జరగలేదని అన్నారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటెల్ కులాచారి,జాతీయ పసుపు బోర్డు చేర్మెన్ పల్లె గంగరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకర్ లక్ష్మి నారాయణ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి,రూరల్ కన్వీనర్ పద్మ రెడ్డి,కార్పొరేటర్ మాస్టర్ శంకర్,సాయి వర్ధన్,వెల్డింగ్ నారాయణ,మండల అధ్యక్షులు తారక్ వేణుగోపాల్,బాలాపురం ఆనంద్ రావు, కోడూరు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు

# ధ్యానంతోనే ప్రతి ఒక్కరి జీవితం ఆనందమయం



- ప్రజ్ఞానంద సరస్వతి...

కరపత్రం ప్రతినిధి డొంకేశ్వర్,జూన్ 01 :
ధ్యానం ప్రతి ఒక్కరి జీవన విధానంలో భాగమైనట్లయితే వారి జీవితం ఆనందమయంగా ఉంటుందని కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ మంగి



రాములు మారాజ్ అన్నారు.ఆదివారం డొంకేశ్వర్ మండలంలోని అన్నారం గ్రామంలో ప్రధాన వీధుల గుండా శాఖాహార ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా సింధు సత్సంగ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు స్థిత ప్రజ్ఞనంద సరస్వతి హాజరై మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ భగవద్గీతను చదివి ఆచరించాలని,చిన్నారులకు చిన్ననాటి నుండి భగవద్గీత పట్ల ఆసక్తి కనబరిచేలా



ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.సనాతన ధర్మాన్ని పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి,దయానంద్,గంగాధర్, శ్రీనివాస్,సాయికుమార్,సత్యనారాయణ రాజు,సంతోష్ కుమార్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్బల్ పోటీలకు జిల్లా జట్ల ఖరారు

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం జడ్పీహెచ్ఎస్ కల్లెడ పాఠశాలలో ఉమ్మడి జిల్లాల ఉమెన్ హ్యాండ్ బాల్ జిల్లా సాయి క్రీడాకారుల ఎంపికలు నిర్వహించారు.ఎంపికలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 4 నుంచి నల్గొండ జిల్లాలో నిర్వహించబోయే 47వ తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ మెన్ ఉమెన్ హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొనడం జరుగుతుందని జిల్లా హ్యాండ్ బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు గంగా మోహన్ చక్రూ,పింజ సురేందర్ లు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు టీ.విద్యాసాగర్ రెడ్డి పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొని





మాట్లాడుతూ,నల్గొండ జిల్లా లో జరగబోయే 47 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ మెన్,ఉమెన్ హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.గత నెల తమిళనాడులో జరిగిన సౌత్ జోన్ హ్యాండ్ బాల్ నేషనల్ టోర్నమెంట్ తెలంగాణ మహిళ హ్యాండ్ బాల్ జట్టులో జిల్లా క్రీడాకారిణి సంకీర్తన పాల్గొని జాతీయ స్థాయిలో 3 వ స్థానం కైవసం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సంకీర్తనను అభినందిచారు.ఈ కార్యక్రమంలో జిల్లా హ్యాండ్ బాల్ కోశాధికారి గట్టడి రాజేష్ వ్యాయామ ఉపాధ్యాయులు రమణ,మాధురి,సంజీవ్,సీనియర్ హ్యాండ్ బాల్ క్రీడాకారులు రాహుల్,సాయి,విష్ణు,సాయి శ్రావణిత్ లు పాల్గొన్నారు.

# గోసంగి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

నిజామాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా టి.ఎన్.జి.వో భవన్ లో గోసంగి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గోసంగి, బేడబుడగజంగం కులానికి చెందిన పదవ తరగతి పాస్ అయిన విద్యార్థిని,విద్యార్థులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా



హాజరైన తెలంగాణ విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ సరిత విద్యతోనే బడుగుబలహీన వర్గజాతుల అభివృద్ధి సాధ్యమని,గోసంగి కులస్తులు విద్యకు నోచుకోని పరిస్థితుల్లో ఉన్నారని డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రేరణగా తీసుకుని చదవాలని,చదువు ఒక్కటే మనిషి జీవితం మారుస్తుందని అన్నారు.అనంతరం గోసంగి విద్యార్థులను శాలువ మేమేంటోలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అతిధులుగా మాజీ ఎంఈఓ, ప్రిన్సిపాల్ బి.సాయిలు,ఎస్సి 57ఉపకులాల రాష్ట్ర అధ్యక్షులు నిరగొండ బుచ్చన్న,గోసంగి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాజేష్, ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ గంధం బుద్ధిరాజు, రాసరి పెంటన్న, గోసంగి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఈర్నాల లక్ష్మణ్, కొండపల్లి గంగయ్య పాల్గొన్నారు.గోసంగిసంఘం నాయకులు సాదుల వీరేశంతో పాటు 150మంది గోసంగి, బేడ బుడగజంగం కులాలకు చెందిన పదవ తరగతి పాస్ అయిన విద్యార్థినీ,విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

నాడు సెయింట్ జాన్స్ హై స్కూల్ 1991-92 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల కుటుంబ సమ్మేళనం నిజామాబాద్ లో పటేల్స్ కమ్యూనిటీ హాల్,నిజామాబాద్ లో నిర్వహించారు.91 92 బ్యాచ్ లో గల స్నేహితులను కలిసి బాగోగులు తెలుసుకున్నారు.ఆత్మీయంగా కలుసుకొని కుటుంబ వివరాలు తెలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.అనంతరం వారికి విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించి,అప్పటి జ్ఞాపకాల గురించి





మాట్లాడి సంతోషం వ్యక్తపరిచారు.ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మాట్లాడుతూ,33 సంవత్సరాల తర్వాత స్కూల్ లేనప్పటికీ పూర్వ విద్యార్థులు వారిని గుర్తించి సన్మానించినందుకు హర్షం వ్యక్తం చేశారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు టిప్పర్ల పట్టివేత...




కరపత్రం ప్రతినిధి బోధన్ జూన్ 01..
బోధన్ మండలం మంజీరా పరివాహక ప్రాంతం హంగర్గ గ్రామం నుండి శనివారం రాత్రి 11గంటల సమయంలో ఇసుక అక్రమ రవాణా చేస్తూ బోధన్ వైపుకు వస్తున్న రెండు టిప్పర్లను పట్టుకుని రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్లపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఇసుక అక్రమ రవాణా కు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# బోధన్ పట్టణంలో తిరంగా ర్యాలీ...




సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా ఆదివారం మనం సైతం దేశం కోసం నినాదంతో సిటిజెన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని మారుతి మందిరం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు జాతీయ జండాలు చేత పట్టుకుని జై భారత్, వందేమాతరం నినాదాలతో పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా దేశం కోసం చేసిన పోరాటాలను గుర్తు చేస్తూ జవాన్ లను కొనియాడారు. అనంతరం పహాల్గావ్ ఉగ్ర దాడిలో అమరులైన వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, మోహన్ రెడ్డి, సుధాకర్ చారి, శ్రీనివాస్ రావు, ప్రవీణ్ మహారాజ్, గోపి, సుదర్శన్, గంగాధర్, ఇంద్రకరణ్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ సొసైటీ చైర్మన్ వివాహ వార్షికోత్సవ వేడుకలు



కరపత్రం ప్రతినిధి బాన్సువాడ జూన్ 1
బీర్కూరు మండలంలోని దామరంచ గ్రామానికి చెందిన మాజీ సొసైటీ చైర్మన్ సాయి రెడ్డి, సుగుణ దంపతుల 40వ వివాహ వార్షికోత్సవ వేడుకలు కుటుంబ సభ్యుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దేశాయిపేట సొసైటీ డైరెక్టర్ మోహన్ రెడ్డి దంపతులు, ప్రసాద్ రెడ్డి, జ్ఞానేందర్ రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకాక్ నుంచి బ్యాగుల్లో అరుదైన పాములు.. ఎయిర్ పోర్ట్ లో ల్యాండ్ అవగానే..



అధికారుల కళ్లు గప్పి బ్యాంకాక్ నుంచి అక్రమంగా తరలిస్తున్న 37 పాములు, తాబేళ్లను శనివారం శంషాబాద్ విమానాశ్రయం అధికారులు పట్టుకున్నారు. ముంబైకి చెందిన షేక్ నిజాముద్దీన్, షేక్ అల్తాఫ్ అలీ బ్యాంకాక్ నుంచి ప్రాణాలతో ఉన్న 28 రెడ్ టెయిల్డ్ బాంబూ పిట్ వైపర్‌లు, 3 స్పైడర్ టెయిల్డ్ హార్న్‌డ్ వైపర్‌లు, 6 తాబేళ్లను తమ లగేజ్‌లో గుట్టుగా దాచిపెట్టుకుని ఇండిగో ఎయిర్‌లైన్స్ 6ఈ-1066 విమానంలో శంషాబాద్‌లో దిగారు. అనుమానం వచ్చిన అధికారులు వారిని విచారించగా అసలు విషయం బట్టబయలైంది. ఈ ఇద్దరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని విమానాశ్రయం అధికారులు తెలిపారు.ప్రాణాలతో ఉన్న 28 రెడ్ టెయిల్డ్ బాంబూ పిట్ వైపర్‌లు, మూడు స్పైడర్ టెయిల్డ్ హార్న్‌డ్ వైపర్‌లు, ఆరు తాబేళ్లను తమ సామగ్రిలో రహస్యంగా భద్రపరిచి ఇండిగో ఎయిర్‌లైన్స్ 6ఈ-1066 విమానంలో ప్రయాణించి శంషాబాద్‌లో దిగారు. వారి ప్రవర్తనపై అనుమానం వ్యక్తం చేసిన కస్టమ్స్ అధికారులు ఇద్దరినీ అదుపులోకి తీసుకుని వారి సామగ్రిని తనిఖీ చేయగా వాటిల్లో పాములు, తాబేళ్లు బయటపడ్డాయి. వాటిని స్వాధీనం చేసుకుని, ఇద్దరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు.